RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

12 జూన్ 2023

సోమవారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :97

ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కాంగ్రెస్‌ను కేసీఆర్ పెంచి పోషిస్తుండు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ గల్లీలో లేదు..ఢిల్లీలో లేదని విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. 2023 జూన్ 11 ఆదివారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ తో కలిసి ఆయన ర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎక్కడ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతు అవుతుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ను పెంచి పోషిస్తున్నదని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనన్నారు బండి సంజయ్. బీఆర్ఎస్ బలంగా లేని చోట 30 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సీఎం కేసీఆర్ స్వయంగా చేస్తున్నారని అన్నారు. ఎంఐఎం సైతం వారికే మద్దతు ఇస్తుని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సిద్ధాంతాలు లేవని చెప్పారు బండి సంజయ్. బీఆర్ఎస్ సిద్దాంతం దోచుకోవడం అయితే.. కాంగ్రెస్ సిద్దాంతం దేశ ద్రోహులతో స్నేహం చేయడం అన్నారు. ఇక ఎప్పుడు ఎన్నికలు జరిగిన బీజేపీ సిద్దంగా ఉందన్నారు. బీజేపీ సింగిల్ గానే పోటీ చేసి సింగిల్ గానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## తెలంగాణలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నా

రెండేళ్లుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు తనకు అందుబాటులో లేరన్న తమిళిసై

అవరోధాలను అవకాశాలుగా మార్చుకోవడమే తన బలమని వ్యాఖ్య

మహిళలు సమస్యలు చెప్పుకునేందుకు ముందుకు రావాలన్న గవర్నర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై పరోక్ష విమర్శలు చేశారు. తెలంగాణలో తాను ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నానని ఆమె చెప్పారు. రెండేళ్లుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు తనకు అందుబాటులో లేరని వ్యాఖ్యానించారు. అవరోధాలను అవకాశాలుగా మార్చుకోవడమే తన బలమని.. అలాగే అన్నింటినీ దాటగలుగుతున్నానని చెప్పుకొచ్చారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో తమిళిసై మాట్లాడుతూ.. పరిస్థితులను ఆస్వాదిస్తూ, తగినట్టు స్పందించడం ద్వారా పని భారం లేకుండా చేసుకోవచ్చని చెప్పారు. మహిళలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. లైంగిక వేధింపులపై బాల్యం నుంచే ఆడపిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కాస్త సమయం కేటాయిస్తే ఆడపిల్లలు అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆరోగ్య బీమాపై అవగాహన పెరగాలని తమిళిసై సూచించారు. “ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడతాయి. అప్పట్లో సీఎంతో మాట్లాడి ఆయుష్మాన్ భారత్.. తెలంగాణలో అమలయ్యేలా చేశాం” అని వెల్లడించారు. మనం డబ్బును లెక్కబెడుతున్నాం కానీ క్యాలరీలు లెక్కిస్తున్నామా? అని ప్రశ్నించారు. ఒక్క మహిళ విజయం 1000 మంది పురుషుల విజయంతో సమానమని చెప్పారు.

## భట్టి లాగా పది రోజులు పాదయాత్ర చేసి చూపించు..

మంత్రి జగదీష్ రెడ్డిపై కోమటిరెడ్డి ఫైర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంత్రి జగదీష్ రెడ్డిపై కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైరయ్యారు. భట్టి విక్రమార్క తన స్వార్థం కోసమే పాదయాత్ర చేస్తున్నారని అంటున్నావ్ కదా... భట్టి లాగా పది రోజులు పాదయాత్ర చేసి చూపించాలని సవాల్ విసిరారు. నల్లగొండ జిల్లాలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు కోమటిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి జగదీష్ రెడ్డిపై అనేక కేసులున్నాయన్నారు. 2014లో సీఎం కేసీఆర్ ఇక్కడే కూర్చొని కూర్చి వేసుకొని నక్కలగండి ప్రాజెక్టు పూర్తిచేస్తా అన్నాడు.. ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ డ్యామ్ కట్టించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు.

వివరాలు 2లో..

## మంత్రి హరీశ్ రావుకు ఫ్యాన్ అయిపోయా

సిద్ధిపేట అభివృద్ధికి మంత్రి హరీశ్ రావు ఎంతో చేశారన్న రాజమౌళి

తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని వ్యాఖ్య

ఆర్ఆర్ఆర్ తో తెలుగు సినిమాను విశ్వవ్యాప్తం చేశారని హరీశ్ రావు ప్రశంసలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ మంత్రి హరీశ్ రావుపై దర్శకధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. సిద్ధిపేట అభివృద్ధిని చూసినప్పటి నుంచి హరీశ్ రావుకి తాను ఫ్యాన్ అయ్యానని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి సీఎం కేసీఆర్ సైతం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. బంజారాహిల్స్ లో లిటిల్ స్టార్స్ అండ్ షీ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హరీశ్ రావు, రాజమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. “సిద్ధిపేటలో గతంతో పోలిస్తే చాలా అభివృద్ధి జరిగింది. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి హరీశ్ రావు కృషి తెలిశాక.. నేను ఆయన అభిమానిగా మారిపోయా. రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు” అని చెప్పారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. బాహుబలితో తెలుగు సినిమాను దేశ వ్యాప్తం చేస్తే.. ఆర్ఆర్ఆర్ తో విశ్వవ్యాప్తం చేశారని రాజమౌళిని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ సినిమాలోని పాటకు ఆస్కార్ రావడంపై ఆనందం వ్యక్తం చేస్తూ.. రాజమౌళిని మంత్రి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు తీసి, విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



## సిగ్గుగా అనిపించడం లేదా అని జగన్ ను అడుగుతున్నా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఏపీ రాజకీయాలపై బీజేపీ అగ్రనాయకత్వం తీవ్రస్థాయిలో దృష్టి సారించినట్టు అర్థమవుతోంది. వైసీపీ, బీజేపీ నేతల మాటల యుద్ధంలో తాజాగా కేంద్రమంత్రి అమిత్ షా కూడా రంగప్రవేశం చేశారు. మోదీ 9 ఏళ్ల పాలనపై ఈ సాయంత్రం విశాఖ రైల్వే గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభకు అమిత్ షా హాజరయ్యారు. సీఎం జగన్ పాలనను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత నాలుగేళ్లుగా ఏపీలో పాలన అంతా కుంభకోణాలు, అవినీతిమయమేనని విమర్శించారు. విశాఖ అరాచక శక్తులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. ఏపీ అభివృద్ధికి తొమ్మిదేళ్లలో రూ.5 లక్షల కోట్లు

వివరాలు 2లో..

## షెడ్యూల్ ప్రకారమే స్కూల్స్ రీ ఓపెన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఎండలు మండిపోతున్న వేళ.. విద్యార్థులకు ఇబ్బంది అవుతుందన్న కారణంతో బడులకు వేసవి సెలవులను పొడిగించనున్నారనే వార్తలు సోషల్? మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయంపై విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. జూన్ 12నే బడులు తెరుచుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. వేసవి సెలవులు పొడిగించే ఆలోచన లేదని యథావిధిగా షెడ్యూల్ ప్రకారమే రీ ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు హెల్తీ డ్రింక్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడులు తెరుచుకున్నా ఎండలు పూర్తిగా తగ్గే అవకాశం లేదు. చాలా మంది పిల్లలు బ్రేక్ ఫాస్ట్ చేయకుండానే స్కూల్‌కి వస్తున్నట్లు అధికారుల

వివరాలు 2లో..

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిం ది. అయితే.. ఈ సందర్భంగా పరీక్ష రాసిన అభ్యర్థులు మాట్లాడుతూ.. గతంలో గ్రూప్ 1 పరీక్ష కంటే ఈసారి పేపర్ ఈజీగా వచ్చిందని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## పాక్ గగనతలంలోకి దూసుకెళ్లిన ఇండిగో

- వాతావరణం అనుకూలించక పాకిస్థాన్ గగనతలంలోకి వెళ్లిన ఇండిగో విమానం
- అమృత్ సర్ నుంచి అహ్మదాబాద్ వెళుతున్న విమానం
- టేకాఫ్ తీసుకున్న కొద్దిసేపటికే ప్రతికూల వాతావరణం
- దాంతో లాహోర్ నగరానికి ఉత్తర దిక్కుకు చేరుకున్న ఇండిగో ప్లేన్
- అరగంట తర్వాత తిరిగి భారత్ లో ప్రవేశం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓ ఇండిగో విమానం ప్రతికూల వాతావరణం కారణంగా పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించింది. అమృత్ సర్ నుంచి అహ్మదాబాద్ వెళుతున్న ఈ విమానం గాల్లోకి లేచిన కొద్దిసేపటికే వాతావరణం మారిపోయింది. దాంతో ఆ ఇండిగో విమానం పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించింది. దాదాపు 30 నిమిషాల పాటు ఆ విమానం పాక్ గగనతలంలోనే ఉండిపోయింది.

వివరాలు 2లో..

## కేటీఆర్ తల పొగరు హిమాలయాలకు పాకింది

- కేటీఆర్ పై షర్మిల విమర్శలు
- మీ చేతకాని పాలనే తెలంగాణకు పెద్ద లోపం అని స్పష్టీకరణ
- మీ పాలన ఫాంహౌస్ కే పరిమితమైందని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ మంత్రి కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు. చిన్నదొర కేటీఆర్ తలపొగరు హియాలయాలకు పాకిందని పేర్కొన్నారు. “ప్రజాదర్బార్ పెట్టవద్దట... ప్రజల సమస్యలు

వివరాలు 2లో..

## అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిందే..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో అభివృద్ధి జరగాలంచే డబులు ఇంజిన్ సర్కారు రావాల్సిందేనని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ అన్నారు. జయశంకర్

వివరాలు 2లో..

## ఢిల్లీలో తెచ్చిన ఆర్డినెన్స్‌లు.. మిగితా రాష్ట్రాల్లోనూ తెస్తరు

రాష్ట్రాలను హెచ్చరించిన సీఎం అరవింద్ కేజ్రీవాల్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : దేశ రాజధాని ఢిల్లీపై పెత్తనం కోసం కేంద్రం తీసుకువచ్చిన స్పెషల్ ఆర్డినెన్స్ రానున్న రోజుల్లో మిగతా రాష్ట్రాల్లోనూ తీసుకువస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆమ్ ఆద్మీ పార్టీ జూన్-11న ఏర్పాటు చేసిన మహా ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఇప్పుడు ఢిల్లీపై దాడి చేస్తోందని రానున్న రోజుల్లో మిగతా రాష్ట్రాల హక్కులను కాలరాసే మరిన్ని ఆర్డినెన్స్?లను తీసుకువస్తుందని విమర్శించారు. ఈ ఆర్డినెన్స్?తేవడం అంటే ప్రజలను అవమానించడమేనని వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- మొదటి పేజీ తరువాయి

ఔటాఫ్ సబ్జెక్ట్ ప్రశ్నలు రాలేదన్నారు. పరీక్ష హాల్లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఇన్విజిలేటర్ ఫోన్లను కూడా లోపలికి అనిమతించ లేదని అభ్యర్థులు తెలిపారు. ఇప్పుడు జరిగిన గ్రూప్ 1 లో ఎక్కువ మంది మంచి మార్కులు సాధించే అవకాశం ఉందని పరీక్ష రాసిన అభ్యర్థులు వెల్లడించారు. కాగా పేపర్ లీకేజీ నేపథ్యంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. ఈసారి ఆఫ్‌లైన్ పద్ధతిలో, ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత ఏడాది ఏప్రిల్ 26న నోటిఫికేషన్ జారీ చేశారు. అక్టోబర్ 16న గ్రూప్ 1 పరీక్ష జరిగింది. 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 2,85,916 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మెయిన్స్ పరీక్షలకు 25,050 మంది అభ్యర్థులను కమిషన్ ఎంపిక చేసింది. అభ్యర్థులు షూలు ధరించి రావొద్దని..

చెప్పులను ధరించే ఎగ్జామ్ సెంటర్లకు రావాలని అధికారులు సూచించారు. గోరింటాకు, టాటూలతో రావొవద్దని స్పష్టం చేసింది. వాచీలు కూడా అనుమతించమని కమిషన్ స్పష్టం చేసింది.

# 2024లోనూ మోడీ గెలిస్తే... 'నరేంద్ర పుతిన్' పాలనే!!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):**ప్రధాని నరేంద్ర మోడీ పై పంజాబ్ సీఎం భగవంత్ మాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2024లో జరిగే లోక్సభ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ... 'నరేంద్ర పుతిన్' గా మారుతారని.. ఆధిపత్య రాజకీయాలు.. ఏకీకృత వ్యవస్థకు ఆయన తెరదీస్తారని హెచ్చరించారు. ఢిల్లీ రాష్ట్రంలో ఉద్యోగుల పోస్టింగ్లు బదిలీలపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2024లో జరిగే లోక్సభ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఇక దేశంలో ఎన్నికలు ఉండవన్నారు. నరేంద్ర మోడీ 'నరేం ద్ర పుతిన్' అయిపోతారని మాన్ చెప్పారు. బీజేపీ నేతలు మోడీని భారత దేశ యజమానిగా భావిస్తున్నార న్నారు. 140 కోట్ల మంది భారతీయులు దేశాన్ని కాపాడుకోవాలని నిర్ణయించుకుంటే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు.

ఢిల్లీ రాష్ట్రంలోని బ్యూరోక్రాట్ల పోస్టింగులు బదిలీలపై అధికారాన్ని నేషనల్ కేపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీకి కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్ను మే 19న తీసుకొచ్చింది. ఢిల్లీ రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే ఈ అంశంపై అధికారం ఉంటుందని అంతకుముందు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ ఆర్డినెన్స్ను వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసులు ఈ మైదానంతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ సభలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ రాష్ట్ర మంత్రి గోపాల్ రాయ్ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగానే సీఎం మాన్.. మీడియాతో మాట్లాడుతూ.. ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే.. దీనిపై బీజేపీ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.



# సిగ్గుగా అనిపించడం లేదా అని జగన్ ను అడుగుతున్నా

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చామని అమిత్ షా వెల్లడించారు. ఆ అభివృద్ధి ఎక్కడైనా కనిపిస్తోందా? ఆ డబ్బంతా ఎటు వెళ్లింది? అని ప్రశ్నించారు. "తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని జగన్ చెప్పుకుంటున్నారు. దేశంలో రైతు ఆత్మహత్యల్లో మాత్రం ఏపీ 3వ స్థానంలో ఉంది. సిగ్గుగా అనిపించడంలేదా అని జగన్ ను అడుగుతున్నా. రైతుల ఆత్మహత్యలపై వైసీపీ ప్రభుత్వం తలదించుకోవాలి. రైతులకు కేంద్రం ఇచ్చే డబ్బును తామే ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు. కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యంపైనా జగన్ ఫొటోలు వేసుకుంటున్నారు. ఈసారి ఎన్నికల్లో ఏపీలో 20 ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలవాలి. 300 సీట్లతో మోదీ మరోసారి ప్రధాని కావడం ఖాయం" అని అమిత్ షా పేర్కొన్నారు.

# జగన్ మీద గన్ పేల్చిన అమిత్ షా...!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):**అంతా అనుకున్నట్లే అయింది. జగన్ మీద గన్ పేల్చాలని అది బీజేపీ పెద్దల నోటి వెంట నుంచి తూటాల్లాంటి మాటలు రావాలని చాలా కాలంగా టీడీపీ కోరుకుంటూ వస్తోంది. ఏపీ బీజేపీ నేతలు ఒక వైపు సన్నాయి నొక్కులు నొక్కుతూ వైసీపీ మీద చేస్తున్న ఆరోపణల సంగతి ఎలా ఉన్నా కేంద్ర బీజేపీ నేతల దీవెనలు మాత్రం జగన్ కి నిండుగా ఉన్నాయని అంతా అనుకున్నారు. వైసీపీ కూడా అలాంటి భ్రమలలోనే ఉండేలా చేసింది. జాగ్రత్తగా చూసుకుంది. అయితే ఇపుడు కేంద్ర పెద్దలే బాహాటంగా ఫస్ట్ టైం జగన్ మీద గన్ ఎక్కుపెట్టారు. ఎవరైతే జగన్ని గట్టిగా టార్గెట్ చేస్తే బాగుంటుందో అలనటి నేత అయిన అమిత్ షా జగన్ మీద ఒక్క లెక్కన ఫైర్ అయ్యారు. ఏపీలో జగన్ పాలన అవినీతిమయం అంటూ నిప్పులు చెరిగారు. నాలుగేళ్ల కాలంలో ఏమి సాధించారు అని నిలదీశారు. ఎటు చూసిన అక్రమాలే తప్ప ఏముంది మీ పాలన అంటూ జగన్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యల విషయంలో ఏపీ మూడవ స్థానంలో ఉందంటే సిగ్గుపడాలని అమిత్ షా అంటున్నారు. మోడీ ఏపీకి నిధులు ఇస్తున్నారని అయినా తమవే పథకాలు అని చెప్పుకోవడమేంటి అమిత్ షా ప్రశ్నించారు.కేంద్రం ఇచ్చే పథకాల మీద జగన్ ఫోటో ఎందుకు అని నిగ్గదీశారు. అంతే కాదు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తే అవి ఏమయ్యాయో చెప్పాలని జగన్ కి ఆయన పెద్ద ప్రశ్న వేశారు. గడచిన తొమ్మిదేళ్ళలో ఏపీకి సంబంధించి నిధులు ఇస్తే వాటిని ఏపీ ప్రభుత్వాలు ఖర్చు చేయలేదని అమిత్ షా అంటున్నారు. మరో వైపు యూపీయే ప్రభుత్వం పాలన మీద కూడా ఆయన విమర్శలు సంధించారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి అవినీతిపరుల మీద చర్యలు తీసుకునే ధైర్యం లేదని అమిత్ షా మండిపడ్డారు. దేశాన్ని పదేళ్ల యూపీఏ పాలనలో 12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఫ్లాష్ బ్యాక్ కథలు చెప్పారు. అయితే నరేంద్ర మోదీ ఏలుబడిలో మాత్రం ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదు. అందుకే 2024 ఎన్నికల్లో కూడా మోదీనే గెలిపించాలన్నరు. ఈసారి 300 పైగా ఎంపీ స్థానాల్లో మళ్లీ విజయం సాధిస్తామని అమిత్ షా ధీమా వ్యక్తం చేయడం గమనార్హం. అదే టైం లో ఏపీకి సంబంధించి పాతికకు పాతిక ఎంపీ సీట్లు బీజేపీకి ఇవ్వమని ఆయన కోరుతున్నారు. ఎక్కడా పొత్తుల గురించి కానీ మిత్రుల గురించి కానీ మాట్లాడకుండా ఏపీలో సోలోగా బీజేపీని గెలిపించమని అమిత్ షా కోరడమే గమనార్హం. ఏపీలో బీజేపీ గెలుస్తుందని ఆయన అంటున్నారు. ఏపీకి బీజేపీ ఎంతో మేలు చేసింది కాబట్టే తాము గెలుస్తమని కూడా చెబుతున్నారు. మరి ఆ విధమైన పాజిటివ్ వేవ్ బీజేపీకి ఏపీలో ఉందా అన్నదే చర్చగా ఉంది.

# హరీష్ రావుకు కేసీయార్ మీద పీకలదాకా కోపం !



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**తెలంగాణా మంత్రి హరీష్ రావుకు కేసీయార్ మీద పీకల దాకా కోసం ఉందా. ఉంటే అది ఏపీకి చెందిన మాజీ మంత్రికి ఎలా తెలిసింది. ఏమో తనకు అంతా తెలుసు అంటున్నారు మాజీ మంత్రి పేర్ని నాని. అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లుగా మామ మీద కోపం పెట్టుకుని ఏపీలోని వైసీపీ ప్రభుత్వం మీద హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు అని పేర్ని నాని అంటున్నారు. హరీష్ రావు ప్లాన్ ఏంటంటే తాము ఆవేశపడిపోయి కేసీయార్ ని నాలుగు మాటలు అంటే మామను ఆ విధంగా తిట్లు తినిపించి మానసిక ఆనందం పొందడమే హరీష్ రావు టార్గెట్ అని అంటున్నారు. కేసీయార్ ని తిట్టించాలి అంటే వైసీపీ మీద పడిపోతే వారే తగులుకుంటారన్న ఒక విధమైన కుత్సిత ఆలోచనతోనే హరీష్ రావు మాటిమాటికి తమ మీద పడి విమర్శలు చేస్తున్నారని పేర్ని నాని తేల్చేశారు. కేసీయార్ అమాయకుడు అయితే ఏనాడో ఆయన్ని అధికార పీఠం నుంచి కూలదోసి తాను సీఎం అయ్యేందుకు హరీష్ రావు కుట్రకు తెర లేపేవాడేనని పేర్ని నాని కొత్త విషయం చెప్పారు. ఏపీ ప్రభుత్వానివి మాటలు మాత్రమే అని అంటున్న హరీష్ రావు చేతలు ఏంటో తమకు తెలియదా అని పేర్ని నాని ఎకసెక్కమాడారు. ఆయన చేతలు మరీ ఎక్కువ కావడం వల్లనే కేసీయార్ 2018లో రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారని పేర్ని నాని ఫ్లాష్ బ్యాక్ ని గుర్తుకు తెచ్చారు.

హరీష్ రావు సంగతేంటో తెలుసు కనుకనే కేసీయార్ అలా చేశారని అన్నారు. చంద్రబాబు బాటలో వెళ్ళి మామకు వెన్నుపోటు పొడుద్దామనుకుంటే అక్కడ ఉన్నది కేసీయార్ అని ఎన్టీయార్ కాదని పేర్ని నని ఎద్దేవా చేశారు. కేటీయార్ అన్నా కేసీయార్ అన్నా పీకల దాకా కోపం పెట్టుకుని హరీష్ వైసీపీ మీద చేసే విమర్శలను తాము లైట్ తీసుకుంటామని అన్నారు.

అయినా ఏపీ గురించి హరీష్ రావుకు ఎందుకు అని ఆయన నిలదీశారు. చాలా కాలంగా వైసీపీ నుంచి కేసీయార్ తిట్టాలని అది విని తాను సంబరపడాలని హరీష్ రావు ఉబలాటపడుతున్నారని అయితే ఆ కోరికను తొందరలోనే తీరుస్తామని పేర్ని నాని చెప్పడం విశేషం. ఈసారి హరీష్ రావు మళ్లీ ఏపీ సర్కార్ మీద వైసీపీ మీద నోరు చేసుకుంటే మాత్రం కేసీయార్ నే నేరుగా అనాల్సి వస్తుందని ఆయన అంటున్నారు. మొత్తానికి వెటకారాన్ని మిళాయించి మరీ హరీష్ రావుకు పేర్ని నాని ఇవ్వాలినవి నాలుగు ఇచ్చేశారు అంటున్నారు. మరి పేర్ని నాని చెప్పినట్లుగా కేసీయార్ మీద పీకల్లోతు కోపం హరీష్ కి ఉందా. ఆయన సీఎం కావాలనుకుంటున్నారా ఇవన్నీ పేర్ని నానికి ఎలా తెలుసు అంటే రాజకీయాల్లో ఇవన్నీ మామూలే అనుకోవాలేమో.

## షెడ్యూల్ ప్రకారమే స్కూల్స్ రీ ఓపెన్

- మొదటి పేజీ తరువాయి

రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఫస్ట్?డే నుంచి రాగి జావా అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.

## అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిందే..

- మొదటి పేజీ తరువాయి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సీనియర్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 1980లో జన సంఘ్‌తో ప్రారంభమైన పార్టీ.. కార్యకర్తల కృషితో ఈ రోజు ఇంత పెద్ద పార్టీగా అవతరించిందని కేంద్ర మంత్రి చెప్పారు. సీనియర్ కార్యకర్తలే పార్టీకి పునాది రాళ్లు అని.. సీనియర్ కార్యకర్తలు వారి అనుభవాన్నీ, నైపుణ్యతను పార్టీ అభివృద్ధికి వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. దేశంలో అత్యధిక ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిగిన ఎకైక పెద్ద పార్టీ బీజేపీనే అని ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 9 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనసంఘ్ కార్యక్రమం ద్వారా ప్రధాని దేశవ్యాప్తంగా ప్రజలను నేరుగా కలవనున్నారని ఆయన చెప్పారు. "2014కు పూర్వం చాలా ప్రభుత్వాలు అధికారం చెలాయించాయి.గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని ప్రధాని అనతి కాలంలో చేసి చూపించారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి మోడీ కృషి చేస్తున్నారు. 11 లక్షల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ పేరుతో 6వేల రూపాయల పంట పెట్టుబడి అందిస్తున్నారు. రైతులపై భారం పడకుండా ఎరువుల ధర తగ్గించి అందిస్తున్నారు. పండించిన పంటలకు కూడా గిట్టుబాటు ధర అందిస్తున్నారు. మోడీని అడ్డుకోవడానికి అవినీతి పరులంతా ఒక్కటవుతున్నారు. గత ప్రభుత్వాల పాలనలో 74 ఎయిర్ పోర్ట్ లు నిరిస్తే , మోదీ పాలనలో 75 ఎయిర్ పోర్టుల నిర్మాణం జరిగింది. కరోనా కాలంలో 80కోట్ల మంది ప్రజలకు 5కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేశాం. అనతి కాలంలో వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకొచ్చి 3 సార్లు అందించడం జరిగింది.శరవేగంగా ఎదుగుతున్న దేశాలలో ప్రపంచంలోనే మన దేశం 5వ స్థానంలో ఉంది. అభివృద్ధి జరగాలంటే డబులు ఇంజిన్ సర్కార్ రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది." అని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ స్పష్టం చేశారు.

## పాక్ గగనతలంలోకి దూసుకెళ్లిన ఇండిగో

- మొదటి పేజీ తరువాయి

లాహొర్ నగరానికి ఉత్తర దిక్కులో చక్కర్లు కొట్టింది. అనంతరం, వాతావరణం అనుకూలించడంతో గుజ్రన్ వాలా వద్ద తిరిగి భారత్ లోకి ప్రవేశించింది. శనివారం రాత్రి 7.30 గంటల నుంచి 8.01 గంటల వరకు ఈ విమానం పాక్ గగనతలంలో ఉంది. భారత విమానం పాక్ లోకి వెళ్లిన నేపథ్యంలో అక్కడి అధికారులతో అమృత్ సర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సంప్రదింపులు జరిపి మార్గం సుగమం చేసింది. ఆ విమానం అహ్మదాబాద్ చేరుకునే వరకు నిరంతరం పరిస్థితిని సమీక్షించింది.వాతావరణం అనుకూలించని పరిస్థితుల్లో ఇలాంటి ఘటనలు సాధారణమేనని, అంతర్జాతీయంగా అనుమతి ఉందని తెలిపారు. కాగా, మే నెలలో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ (పీఐఏ)కి చెందిన విమానం ఒకటి ఇలాగే వాతావరణం అనుకూలించకపోవడంతో భారత్ గగనతలంలోకి ప్రవేశించింది. ఆ సమయంలో పాకిస్థాన్ లో భ భారీ వర్షం పడుతుండడంతో ఆ విమానం 10 నిమిషాల పాటు భారత గగనతలంలోనే ఉండిపోయింది.

## ఢిల్లీలో తెచ్చిన ఆర్డినెన్స్‌లు.. మిగితా రాష్ట్రాల్లోనూ తెస్తరు

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం హక్కులను కాలరాసి, కేంద్రం కనుసన్నల్లో నడిచే లెఫ్టినెంట్? గవర్నర్? ఆధిపత్యం చెలాయిస్తారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**ప్రధానిపై విమర్శలు..**

ప్రధాని మోడీతో పాటు బీజేపీ టార్గెట్?గా కేజ్రీవాల్?విమర్శలు చేశారు. దేశ రాజ్యాంగాన్ని మార్చి ప్రజలను ప్రధాని మోడీ అవమానించారని, ఇన్నేళ్లలో ఇలాంటి ప్రధానిని ఎన్నడూ చూడలేదని అన్నారు. సుప్రీం కోర్టు నిర్ణయాన్ని తాను పాటించబోనని మోడీ అంటున్నారని అది ఆయన నియంతృత్వానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఆర్డినెన్స్?లని వెనక్కి తీసుకోవాలని డిమాండ్? చేశారు. మోడీ నియంతృత్వానికి ముగింపు పలికే మూమెంట్? దేశ రాజధాని నుంచే ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

## భట్టి లాగా పది రోజులు పాదయాత్ర చేసి చూపించు..

- మొదటి పేజీ తరువాయి

రాబోయే ఎన్నికల కోసం 5 నెలలు కష్ట పడితే.. రానున్న 5 ఏళ్ళు మనవేనని కోమటిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే నుండి సీఎం వరకు అందరూ ఒకేలా ఉంటారు.. కలిసి పనిచేస్తారని చెప్పారు.

## కేటీఆర్ తల పొగరు హిమాలయాలకు పాకింది

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రికి చెప్పుకోవద్దట... అలా చేస్తే వ్యవస్థలో లోపం ఉన్నట్లట" అంటూ షర్మిల మండిపడ్డారు. లోపం వ్యవస్థలో కాదు కేటీఆర్ గారూ... మీ చేతకాని పాలనే తెలంగాణకు పెద్ద లోపం అని స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ చేయాలంటే ప్రజలకు మంచి చేస్తామన్న నమ్మకం ఉండాలి... ప్రజల సమస్యలు తీర్చాలన్న మంచి మనసు ఉండాలి... ప్రజల మధ్య దర్బార్ పెట్టాలంటే దమ్ము ధైర్యం ఉండాలి అని షర్మిల వివరించారు. అది లేకనే తొమ్మిదేళ్లుగా ఫాంహౌస్ కే పరిమితం అయింది మీ పాలన అంటూ విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్టు ఉపన్యాసాలు ఇచ్చినా జనం నమ్మేస్థాయిలో లేరని తెలిపారు. అందుకే జనం మీరు ఎక్కడ పర్యటిస్తే అక్కడ మీ కార్లను వెంబడించి కొడుతున్నారు... ఎక్కడ మీటింగ్ పెడితే అక్కడ నిలదీస్తున్నారు... చేతకాని దద్దమ్మలు అని తిడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా మెక్కుతూ, జనం ఏమైపోతే మాకేంటని చూసే దద్దమ్మలు మీరు అంటూ ధ్వజమెత్తారు. "పింఛను, రేషన్ కార్డు, పాస్ బుక్ లో పేరు మార్పు కోసం ముఖ్యమంత్రి కోసం రావొద్దంట. కొత్త పింఛన్ల కోసం 15 లక్షల మంది సీఎం సంతకం కోసం వేచిచూస్తుంటే అది వ్యవస్థలో లోపమా? కేసీఆర్ పనితీరులో లోపమా? నాలుగేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, లక్షల ఫైళ్లు పెండింగ్ లో పెట్టడం వ్యవస్థలో లోపమా? కేసీఆర్ పనితీరులో లోపమా?" అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.

ప్రజాదర్బార్ పెట్టి ప్రజలకు ఏంకావాలో అడిగిన ఏకైక దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్సార్ మాత్రమేనని, ప్రజా సమస్యలు వినాలన్నా, పరిష్కారం కావాలన్నా మళ్లీ వైఎస్సార్ పాలనతోనే అది సాధ్యమని షర్మిల స్పష్టం చేశారు.

# నడిగడ్డ తండా లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



**శుభ తెలంగాణ :**స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన గిరిజన సంక్షేమ సంఘం నాయకులు మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన వర్గాలు గత 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు , అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్ దీపాలు , విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్, మంజీరా పైప్ లైన్, అలాగే ఇటీవల అకాలం గా కురిసిన భారీ వర్షాల కారణంగా గతంలో నిర్మించుకున్న ఇండ్లను పునర్నిర్మాణం చేద్దామంటే సిఆర్పిఎఫ్ సిబ్బంది నిర్మాణం చెయ్యనివ్వకుండా అడ్డుపడుతున్నారని, సిఆర్పిఎఫ్ సమస్యను వారి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని నడిగడ్డ తాండవాసులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని కోరడం జరిగింది ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ శ్రీకాంత్ నడి గడ్డ తండా లోని సమస్యలను ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపరు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఇస్లావత్ దశరత్ నాయక్, నాయిని రత్నకుమార్, మోహన్ నాయక్, దేవనూరి నరసింహ, కృష్ణా నాయక్, చాకలి రాజు, మద్దిలేటి,లక్ష్మణ్, గణేష్ నాయక్, ఉదయ్,సురేష్ నాయక్,శ్రీను,ప్రకాష్, నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# 'నేతన్న నేస్తం' లబ్దిదారుల ఎంపికకు కసరత్తు



**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చేనేత కుటుంబాలకు %వై=% నేతన్న నేస్తం కింద ప్రభుత్వం ఏటా సాయం అందిస్తుంది. ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు ప్రారంభించింది. చేనేత లబ్ధిదారులు ఈనెల 20 నుంచి వార్డు, గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. జాబితాను పరిశీలించి, జూలై 6, 7 తేదీల్లో అర్హుల తుది జాబితాను ఖరారు చేయనున్నారు. అనంతరం %జవీ% జగన్ వారి అకౌంట్లలో రూ. 24వేల చొప్పున జమ చేయనున్నారు.

# త్రిపురాంతకం లో రౌడీ షీటర్ లా వ్యవహరిస్తున్న ఎస్ ఐ వెంకట సైదులు

- ఎంతోమందిని కొట్టి గాయ పరచిన ఎస్ ఐ
- అతని మీద ఎన్నో ల్యాండ్ సెటిల్ మెంట్లు ఉన్నట్టు ఆరోపణలు
- పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటేనే భయపడుతున్న సామాన్య ప్రజలు
- అతను వచ్చిన తక్కువ కాలంలోనే సెటిల్ మెంట్లు ద్వారా రెండు కోట్లు సంపాదించాడని ఆరోపణలు




**శుభ తెలంగాణ :**త్రిపరాంతకం ఎస్ ఐ వెంకట సైదులు కి ఎవరైతే ముడుపులు గట్టిగా ముట్టచెబుతారో వాళ్ళకి అనుకూలంగా కేసు కడతాడు అని మండలం లో ప్రజల మాట ఎస్ ఐ వచ్చిన తక్కువ కాలంలో ఎక్కువ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నది ఇతనే ఎంతోమంది మిద అన్యాయంగా కేసులు పెట్టాడని ఇతనికి కావలసింది డబ్బే డబ్బులు ఎవరు ఇస్తే వాళ్ళకి అనుకూలంగా కేసులు కడతాడు అని ప్రజల ఆరోపణ దానికి ఉదాహరణే ఈరోజు జరిగిన గొడవ అణ్యం పున్యంతెలియని గురవారెడ్డి అనే వ్యక్తిని ఈరోజు దారుణంగా కొట్టటం జరిగింది దానికి అతను మనస్తాపానికి గురిఐయ్యే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు ప్రస్తుతం అతను వినుకొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్తితి విషమంగా ఉంది ఎస్ ఐ కి ప్రజలను వేదించటం కొత్తేమీ కాదు సామాన్య ప్రజలు అంటే అతనికి చులకన అతనిమీద ఎంక్వైరీ వేసి అతనిని డిస్మిస్ చేయాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులలకు ఘన సన్మానం.

## ఐటిసి పిఎస్పిడి భద్రాచలం యూనిట్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ ఈ 2490 ఆధ్వర్యంలో సన్మానం.



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని సారపాకలో తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ ఈ 2490 ఐటిసి పిఎస్పీడీ భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకుడు మోహన్ రావు, పారుపల్లి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు పినపాక నియోజకవర్గం లో బూర్గంపహాడ్ మండల పరిధిలో అతి తక్కువ మందితో రాష్ట్ర సాధన పోరాటాల్లో పాల్గొన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో బూర్గంపహాడ్ మండలాన్ని ఉంచడానికి తమ వంతు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.ఉద్యమకారుల్ని దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మర్చిపోవడం ఉద్యమకారులన్ని గౌరవించకపోవడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వము గుర్తించకపోవడం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పినపాక నియోజకవర్గం ప్రజాప్రతినిధులు గుర్తించకపోవడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆనాడు పోరాటాల ఫలితంగానే ఈనాడు బూర్గంపహాడ్ మండలంగా ఉందని అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు మోతి పట్టి నగర్ నియోజకవర్గంగా బూర్గంపహాడ్ కొనసాగేదే అని విభజన తర్వాత మండలంగా మిగిలిందని ఆ మండలం కూడా ఉద్యమకారులు, జర్నలిస్టులు చేసిన పోరాట ఫలితమే ఈనాడు తెలంగాణలో కొనసాగుతుందని తెలియజేశారు.ఆనాడు జెండా పట్టుకుని పోరాటాలు చేసిన వారు ఎంతోమంది ఉద్యమకారులు ఉన్నారని వారందరినీ మర్చిపోయి ప్రస్తుతం జెండాల కింద ఎంతోమంది తెలంగాణ రాష్ట్ర సాధకులుగా చెప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉజ్జం కార్లు ఎంతో పోరాటం చేశారని వారందరినీ గుర్తించాల్సిన అవసరం ఉందని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి పిఎస్పీడీ పేపర్ కర్మాగారానికి సంబంధించిన తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో పనిచేసిన పలువురు ఉద్యమకారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత ఉద్యమకారులు కె. మోహన్ రావు,పారుపల్లి శ్రీనివాస్,టి సత్యనారాయణ,ప్రసాద్, పొడియం నరేంద్ర,సాంబ రెడ్డి,కృష్ణ కుమార్ ,శ్రీపాదరావు దుర్గారావు, ఆకుల రఘు, బాగి వెంకట్రావు, మోహన్ రావు పివి రావు,మూర్తి, వెంకట్,సుదర్శన్,అనిల్, భాస్కర్,బాబురావు, పుల్లారావు, రామాంజనేయరెడ్డి, యాకూబ్ పాషా,శ్రీను కృష్ణ సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను అమ్ముకుంటున్న లబ్దిదారులు టిడ్కో గృహసముదాయంలో వసతులు కరువు.

- బ్యాంకుల సహకారం నిల్
- జగనన్న లేఅవుట్లలోనూ జోరుగా ఇళ్ల వ్యాపారం..

**శుభ తెలంగాణ :**పేదవారి సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు దళారీల పాలవుతున్నాయి. చీమలు పెట్టిన పుట్టలు పాముల వశమైనట్లు కొంతమంది పేదల కోసం నిర్మించిన గృహ సముదాయం పెద్దలకు వశం కానుంది. పట్టణంలోని చెరువులకు వెళ్లే దారిలో 52 ఎకరాల్లో నిర్మించిన టిడ్కో గృహాల్లో రహస్యంగా క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. వీటితో పాటు జగనన్న ప్లాట్లు పొందిన లబ్దిదారులు సైతం తమకు కేటాయించిన స్థలాలు అమ్ముకోవటానికి ఆసక్తి చూపుతున్నారు. రియల్ఎస్టేట్ మధ్యవర్తులు ఈ ప్రాంతాల్లో వాలిపోయి క్రయ విక్రయాలు జరుపుతున్నారు.

**సంవత్సరాల తరబడి కొనసాగిన తతంగం...**

మంచినీటి చెరువులకు వెళ్లే మార్గంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలోని 4,512 ఇళ్లను గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ భాగం పూర్తి చేశారు. వసతులు కల్పించకపోవటంతో లబ్దిదారులు ఈ ప్రాంతానికి వెళ్లలేకపోయారు. మరోవైపు ప్రభుత్వం మారడం, టిడ్కో గృహసముదాయంలో కరోనా విజృంభించిన కరోనా రోగులకు ఐసోలేషన్ కోసం వీటిని కేటాయించటంతో మూడున్నర సంవత్సరాలుగా లబ్దిదారులకు అందజేయలేదు. ఈ ప్రాంతంలో టిడ్కో సంస్థ ద్వారా ఫేజ్-1 కింద 430 చదరపు అడుగులకు సంబంధించి 896 గృహాలు, 365 చదరపు అడుగులకు సంబంధించి 512 గృహాలు, 300 చదరపు అడుగులకు సంబంధించి 3,104 గృహాలు కలపి మొత్తం 4,512 గృహాల పనులు పూర్తి అయ్యాయి. అయితే టిడ్కో గృహాల్లో నివాసం ఉండే లబ్దిదారులు మాత్రం 500 కుటుంబాలకు మించరు.

**వసతులు కరువు.. బ్యాంకుల సహకారం నిల్...**

టిడ్కో లబ్దిదారులు ఇళ్లలో నివాసం ఉండాలని అధికారులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్న ప్రజల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. టిడ్కో గృహ లబ్దిదారుల్లో అనేక మందికి సొంత ఇళ్లు కూడా ఉన్నాయి. దూరాభారం కూడా సమస్యగా మారింది. దీంతో పాటు వసతులు కల్పించామని అధికారులు చెబుతున్నా వాస్తవరూపం దాల్చిన దాఖలాలు లేవు. పొదలు విస్తరించి ఉండటం, మురుగునీరు వెలుపలికి వెళ్లేందుకు నిర్మాణాలు పూర్తిగా కొనసాగకపోవటంతో, రవాణా సౌకర్యాలు లేకపోవటం తదితర సమస్యలతో టిడ్కో గృహాల్లో నివాసం ఉండటానికి లబ్దిదారులు ముందుకు రావటం లేదు. మరో వైపు బ్యాంకుల నుంచి కనీస స్పందన కరువైంది. ప్రభుత్వమే బ్యాంకు రుణాలు ఇప్పించి, ఇళ్లు అప్పగిస్తామని మూడేళ్ల క్రితం హామీ ఇచ్చింది. అది నేటికీ కార్యరూపం దాల్చలేదు. ఎక్కువమందికి బ్యాంకు రుణాలు మంజూరయ్యే అవకాశం లేదని సమాచారం. వారిలో కొందరు ఇదివరకే రుణాలు తీసుకోవడం, మరికొందరు సరిగా చెల్లింపులు చేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. అటువంటి లబ్ధిదారులకు ప్రభుత్వం ఏవిధంగా ఇళ్లు కేటాయిస్తుందన్నది అర్థం కాని పరిస్థితి. టిడ్కో ఇళ్ల కోసం టీడీపీ హయాంలో లబ్ధిదారుల వాటాను డీడీల రూపంలో కట్టించుకున్నారు. లబ్ధిదారులు రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు ప్రభుత్వానికి చెల్లించారు. 300 అడుగుల విస్తీర్ణం గల ఇంటికి రూ.500, మిగిలిన రెండురకాల వాటికి రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు డీడీలు తీసుకున్నారు. వైసీపీ అధికారం చేపట్టాక 300 చదరపు అడుగుల ఇళ్లను ఉచితంగా అందించారు.

**జగనన్న లేఅవుట్లలో జోరుగా ఇళ్ల వ్యాపారం...**

చిలకలూరిపేట నియోజకవర్గంలో భారీస్థాయిగా 13,244 మందికి జగనన్న కాలనీల్లో పట్టాలు మంజూరు చేశారు. వీటికోసం ప్రభుత్వం రూ.220 కోట్లు వెచ్చించి 332.46 ఎకరాల భూమి కొనుగోలు చేసింది. ఇందులో ఫస్ట్ ఫేజ్ క్రింద చిలకలూరిపేట పట్టణంలోని పసుమర్రు లేఅవుట్లో 3.022 మంది లబ్దిదారులు గృహాలు కట్టుకొనేందుకు అనుమతులు మంజూరు చేసింది. యడ్లపాడు మండలంలో ఫస్ట్ ఫేజ్ కింద 1355 గృహాలు నిర్మించుకొనేందుకు





అనుమతులు మంజూరు చేసింది.

వెరసి ఫస్ట్ ఫేజ్ కింద 4,377 గృహాలు నిర్మించుకొనేందుకు అవకాశం కల్పించారు. జగనన్న లేఅవుట్లలో ఇళ్ల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఖాళీప్లాటు, నిర్మాణ స్థాయిని బట్టి అమ్మేస్తున్నారు. ఓ పక్క వాలంటీర్ నుంచి అధికారుల వరకూ పెడుతున్న టార్గెట్ల ఒత్తిడి తట్టుకోలేక మరోపక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు ఏమాత్రం చాలక అయిన కాడికి అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలు తమ అవసరాల కోసం అమ్మే ఇంటిస్థలం, ఇంటిని కొందరు వ్యాపారులు, రియల్ కమీషన్ మధ్యవర్తులు క్రయ, విక్రయదారుల మధ్య వ్యాపారాన్ని చక్కబెడుతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు చిరకాల స్వప్నంగా భావించే ఇల్లు రాక రాక వస్తే కట్టుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెగనమ్మేస్తున్నారు.. ఇంటి పట్టా తీసుకున్న ప్రతి ఒక్కరూ జగనన్న ఇంటిని వెంటనే నిర్మించాలని ఏడాదికాలంగా ఒత్తిడి అధికమైంది.

# రైతు మునుగుతున్నా... సీఎం జగన్ పరామర్శించలేరా?: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.

**శుభ తెలంగాణ :**కష్టాల్లో ఉన్న రైతులను, పెద్ద మొత్తంలో నష్టం జరిగినా సీఎం జగన్ కనీసం పరామర్శించలేదని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. తాడేపల్లిగూడెం గమిని ఫంక్షన్ హాలులో జరిగిన తెలుగుదేశం పార్టీ స్టీరింగ్ కమిటీ సమావేశంలో రైతులతో తెదేపా నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబు ఉభయ గోదావరి జిల్లాల్లో రెండు దఫాలుగా 6 రోజులపాటు ఐదారు నియోజకవర్గాల్లో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పి రైతు పోరుబాట నిర్వహించారని తెలిపారు. రైతు మునుగుతున్నా మొద్దు నిద్ర వీడని వైకాపా ప్రభుత్వాన్ని బయటకు తీసుకొచ్చేందుకు జిల్లాల్లో చంద్రబాబు పర్యటించారని అన్నారు. చంద్రబాబు పర్యటనతోనే ప్రభుత్వ యంత్రాంగం కదిలి రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించిందని చెప్పారు. సీఎం జగన్ ఇప్పటికీ కూడా రైతులను పరామర్శించిన పాపాన పోలేదని... ఉభయ గోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం 35 లక్షల టన్నుల ధాన్యం పండితే ఇప్పటివరకూ కేవలం 14 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. రైతులు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు నష్టపోయారని.... ఉభయ గోదావరి జిల్లాల్లో నష్టపోయిన ధాన్యం రైతులతో పాటు మిగిలిన జిల్లాల్లో నష్టపోయిన వాణిజ్య పంటల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రైతు పంటకు బీమా చేయించాలని అసెంబ్లీలో కూర్చొని చంద్రబాబు డిమాండ్ చేశారని ప్రత్తిపాటి



గుర్తుచేశారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం, మరోవైపు రైతులు ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయారో సమాచారం సేకరిస్తామని అన్నారు. వైకాపా ప్రభుత్వం కౌలు రైతులను కూడా మోసం చేసిందని... 15 లక్షలమంది కౌలు రైతులు ఉంటే కేవలం 59 వేల మందిని మాత్రమే కౌలు రైతులుగా గుర్తించిందని తెలిపారు. 65 లక్షల మంది రైతులు ఉంటే కేవలం 43 లక్షల మందికే రైతు భరోసాను ఇస్తోందని అన్నారు. రైతు భరోసాలో కూడా రూ.13,500 ఇస్తామని చెప్పి రూ.7,500 మాత్రమే చెల్లించి మోసం చేస్తోందని విమర్శించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు, టార్పాలిన్ పట్టలు ఇవ్వకుండా మోసం చేసిందని... కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని ప్రత్తిపాటి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన వాటాను చెల్లించలేదని... రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను దగా చేశారని... రైతు భరోసా కేంద్రాలు.... దగా కేంద్రాలుగా తయారయ్యాయని ఆరోపించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో రైతులు ఎంత నష్టపోయారో ఒక అంచనాను తయారు చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని.... ఈ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించకపోతే... చంద్రబాబు సీఎం అయ్యాక న్యాయం చేస్తామని ఇప్పటికే ప్రకటించామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎకరాకు ఎంత పరిహారం ఇవ్వాలి, కౌలు రైతులను ఏ విధంగా గుర్తించాలో విధివిధానాలు రూపొందించి పార్టీ మేనిఫెస్టోలో పెట్టి స్పష్టత ఇస్తామని ప్రత్తిపాటి చెప్పారు. రైతుల వద్ద, మిల్లుల వద్ద వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. హమాలీ ఛార్జీలతో పాటు రవాణా ఛార్జీలను కూడా చెల్లించాలని.... రైతుల వద్ద అనధికారికంగా వసూలు చేసిన డబ్బులను కూడా తిరిగి ఇవ్వాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి స్పందించకపోతే రేపు చంద్రబాబు సీఎం అయ్యాక ఏ విధంగా న్యాయం చేయాలి... ఏ విధంగా సహాయం చేయాలో విధివిధానాలు రూపొందించింది ఒక స్పష్టతనిస్తామని ప్రత్తిపాటి అన్నారు. ఆదాయాన్ని పెంచి... పెరిగిన ఆదాయాన్ని సంక్షేమ పథకాల ద్వారా పేదలకు పంచాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమని... వైకాపా ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమాన్ని అందించాలన్నదే తెదేపా ధ్యేయమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సేవలు అభినందనీయం.

- జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు.
- జర్నలిస్ట్ హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- క్రొత్త అక్రిడిటేషన్ కార్డులను జర్నలిస్టులకు అందజేసిన మంత్రి.
- వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ సంబంధించి బీమా మొత్తం రూ.3,75,000/- జిల్లా కలెక్టర్ తో కలిసి అందజేసిన మంత్రి .



**శుభ తెలంగాణ :**సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయుల పాత్ర సమాజంలో కీలకమైనదని జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు . శనివారం ఉదయం జగదాంబ జంక్షన్ దగ్గర డాల్ఫిన్ డయోగ్నస్టిక్ సెంటర్లో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఉన్నా జర్నలిస్టులు విలువల కోసం పని చేస్తారని, వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ డాల్ఫిన్ డయోగ్నస్టిక్ సెంటర్లో రూ.10,000 పైబడి ఖరీదు చేసే 56 రకాల అన్ని వైద్య పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వైద్యపరీక్షల అనంతరం అవసరమయ్యే అత్యవసర చికిత్సను కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో మరిన్ని నగరాల్లో జర్నలిస్టుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

అనంతరం 2023-24 సంవత్సరానికి నూతనంగా మంజూరు కాబడిన అక్రిడిటేషన్ కార్డులను అక్రిడిటెడ్ జర్నలిస్టులకు మంత్రి అందజేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 300 మంది "వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్" సంబంధించి బీమా మొత్తం రూ.3,75,000/- విలువగల చెక్కును జర్నలిస్టులకు అందజేసారు. జర్నలిస్టు హెల్త్ కార్డులను జర్నలిస్టులకు అందజేసారు.

అక్రిడిటేడ్ వర్కింగ్ జర్నలిస్టులకు రూ.10,000 పైబడి ఖరీదు చేసే 56 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్న డాల్ఫిన్ డయాగ్నసిస్ సెంటర్ డా.వి.సురేష్, డా.లక్ష్మీ ప్రసూనలను ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి విడదల రజిని మరియు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం హెల్త్ చెకప్ కి సంబంధించి టెస్టుల వివరాల కరపత్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకట కుమారి , ఎం.పి ఎంవివి సత్యనారాయణ ,శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,అవంతి శ్రీనివాసరావు , వివిఎమ్ఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల , నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు,ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ మరియు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు...

## నూతన వస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన : షేక్ జాన్ సైదా



**శుభ తెలంగాణ :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంగుంట్ల వాస్తవ్యులు పెదవల్లి పెదబాబు మరియు చినబాబు కుమారుల నూతన వస్త్ర బహుకరణ వేడుకలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో నాదెండ్ల మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, చిలకలూరిపేట జడ్పీటీసీ కోడె సుధారాణి, కోటయ్య మాస్టర్,గొంటు శ్రీనివాసరెడ్డి, మానుకొండ శేషిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సుస్థిర పర్యావరణం కోసం ప్రత్యేక ప్రాజెక్ట్

- విశాఖలో 65 ఇ-ఆటోలు ప్రారంభించిన జిల్లా ఇంచార్జి, వైద్య ఆరోగ్య , వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని.
- రెండు సంస్థల నిధులతో పలు చోట్ల స్వైపింగ్ స్టేషన్లు



**శుభ తెలంగాణ :**సుస్థిర పర్యావరణం కోసమే ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టామని, అందుకోసమే ఇ-ఆటోల వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఇంచార్జి, వైద్య ఆరోగ్య , వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం జిల్లా కు కేటాయించిన ఇ-ఆటోలను బీచ్‌రోడ్డులో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమం లో ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఆసియాకు చెందిన 'అర్బన్ క్లయిమేట్ చేంజ్ రెసిలెన్స్ ట్రస్ట్ ఫండ్' మరియు విశాఖ%--%చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి కింద డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులతో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. వీసీఐసీడీపీ పథకంలో భాగంగా నాలుగు స్వైపింగ్ కమ్ సర్వీస్ స్టేషన్లను ముడసర్లోవ, శాంతిఆశ్రమం, టౌన్ కొత్తరోడ్డు ప్రాంతాల్లో నిర్మించినట్టు తెలిపారు. అంతేకాకుండా 180 లిథియం-అయాన్ స్మార్ట్ బ్యాటల్ని సిద్ధం చేశామన్నారు. ఏడీపీ డీజీ మనీలా సహా జీ%--%20ప్రతినిధులు ఇప్పటికే ఆయా కేంద్రాల్ని సందర్శించారని గుర్తు చేశారు. మెరుగైన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం స్వైపింగ్ స్టేషన్లను, ఇ-ఆటోలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇ-ఆటోల వలన కాలుష్యం తగ్గుతుందని వాటి ప్రత్యేకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున , ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , తిప్పల నాగిరెడ్డి ,అదీప్ రాజు , నెడ్ క్యాప్ చైర్పర్సన్ కేకే రాజు , వియంఆర్డిఎ చైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల , జివిఎంసి సాయి కాంత్ వర్మ , తదితరులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 71/1లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి...



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ కలన్ సర్వేనెంబర్ 71/1లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి మొత్తం 149.32 ఎకరాలు ప్రస్తుతం 35 ఎకరాలలో రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్ కలిసి సర్వేనెంబర్ 71/2,71/3 నెంబర్లతో ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకొని జీవో నెంబర్ 118 కింద రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఈ భూమిలో రెవెన్యూ అధికారులు ఒక్కొక్క ప్లాటు దారుని దగ్గర రెండు లక్షల నుండి 5 లక్షల వరకు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసి డబ్బులు ఇవ్వని వారి నిర్మాణాలను పోలగొట్టి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోయారు. ఇదే భూమిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో సహా ఇల్లు నిర్మించుకున్నారు. ఆర్ఐ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కూడా దొరికింది అధికారుల ఇండ్లు బినామీ పేర్లతో ఉండడం వల్ల ఎవరికి దొరకకుండా ప్రయత్నం చేస్తున్నారు. ఈ భూమి సర్వే చేసేంతవరకు ఇందులో జరుగుతున్న 118 జీవో రిజిస్ట్రేషన్ లను నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రారంభ స్వామి డిమాండ్ చేశారు హయత్ నగర్ మండలంలో ప్రభుత్వ భూములు దాదాపు 70 ఎకరాలు కబ్జాలకు గురై ఉన్నాయి. సాహెబ్ నగర్ కలన్ సర్వేనెంబర్ 71/1లో 35 ఎకరాలు అనుమగల్ హయత్ నగర్ సర్వే నెంబర్ 255 లో 15 ఎకరాలు సర్వేనెంబర్ 25లో 10 ఎకరాలు రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు దగ్గర కోట్ల రూపాయలతో బేరం వాడు చేసుకుని దగ్గరుండి ఇల్లు కట్టిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని రక్షించకపోతే దళిత సంఘాలు అఖిలపక్ష పార్టీలతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఐ భాస్కర్, కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ బోడా రాజశేఖర్, కాంగ్రెస్ ఎస్సీసెల్ బియన్ రెడ్డి అధ్యక్షులు కొంగర నరసింహ, రవి, రాజు, నవీన్ కుమార్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు నిష్పక్షపాత వైఖరి తో అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళ పెళ్లి హుస్సేన్**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ జూన్ 11 ఆదివారం నాడు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,స్థానిక మున్సిపల్ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. తొర్రూర్ డివిజన్లో పనిచేస్తున్న ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయడం జరిగింది, కానీ కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం జర్నలిస్టులకు చిన్నచూపు చూసిన విషయము మనకు కళ్ళకు కట్టినట్టు అవుపిస్తుంది, జీతాలు లేకుండా వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టులకు అన్యాయం చేసుకున్నందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ తరఫుననిరసన తెలియజేస్తున్నాం, అందరికీ ఇచ్చి మరికొందరికి ఇయ్యకపోవడం వివక్షతకు గురి చేస్తున్నట్టు అవుపిస్తుందని మంత్రి పోకడలు కూడా ఒంటెద్దు పోగడ లాగా ఉందని అన్నారు, ఇప్పటికైనా మంత్రి గుర్తించి రానివారికి వెంటనే డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని నేషనల్ రైట్స్ తరఫున డిమాండ్ చేస్తున్నాం,

## యర్రగొండపాలెం మండలంలో యన్ ఆర్ ఈ జి యస్ మచ్చర్ మాస్టర్స్ దే హవా

- తరాలకు సరిపడా డబ్బులు దండుకుంటున్న యన్ ఆర్ ఈ జి యస్ మాస్టర్స్
- ఏ ప్రభుత్వం వచ్చిన యన్ ఆర్ ఈ జి యస్ ఉద్యోగానికి బలే డిమాండ్
- ఎన్ని డబ్బులైన ఇస్తాం మాకు మాత్రం మా ఏరియా యన్ ఆర్ ఈ జియస్ లో ఉద్యోగం కావాలి



**శుభ తెలంగాణ :**రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది. దీనినే కరువు పని అంటారు. అయితే ఈ పథకం పేదలకు లాభం చేకూర్చకపోగ అధికారులు మాత్రం లక్షల్లో ఆదాయం సొమ్ము చేసుకుంటున్నారు. కరువు పని జాబ్ కార్డ్ రావాలంటే మూడువందల రూపాయలు జాబ్ కార్డ్ వచ్చాక కరువుపనికి వచ్చిన వారు రెండు వందలు పనికి రాకపోతే అయిదు వందలు ఇవ్వాలనీ అధికారులు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కరువు పని అధికారుల దెబ్బకి కూలీలు ఇతర జిల్లాలకి పనికిపోతున్నమని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు పంపిణీ



**శుభ తెలంగాణ :**దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.

శనివారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, దివ్యాంగులు కూడా ఆత్మగౌరవంతో జీవించుటకు, వారి పనులు స్వతంత్రంగా చేసుకొనుటకు అవసరమైన ఒక్కొక్కటి సుమారు లక్ష రూపాయల విలువ చేసే అరవై వాహనాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల మరియు వయోవృద్ధుల సహకార సంస్థ ద్వారా అర్హులైన శారీరక వైకల్యం కలిగిన దివ్యాంగులను గుర్తించి మోటరైజ్డ్ వాహనాలను పంపిణీ చేయడమైనదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున , ఎం. వి. వి. సత్యనారాయణ , శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , తిప్పల నాగిరెడ్డి , మేయర్ డి. హరి వెంకట కుమారి ,విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల , నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె. రాజు, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల మరియు వయోవృద్ధుల సహకార సంస్థ చైర్మన్ కుమారి ముంతాజ్ పఠాన్ , తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా బహిరంగ సభకు భారీగా తరలిరావాలి.

- బిజెపి రాష్ట్ర నాయకులు ఎన్ శ్రీవర్ధన్ రెడ్డి.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో పటేల్ గ్రౌండ్స్ లో నిర్వహించే అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయడానికి గూడూరు మండల కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎన్ శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి పథకాలు గ్రామ గ్రామాన ప్రజలందరికీ తెలియపరచాలని ఆయన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అందరికీ దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు మోతీలాల్ నాయక్ ,మేరెడ్డి సురేందర్, వల్లభ్ వెంకటేశ్వర్లు, శ్రీశైలం, మల్లయ్య,మల్లేష్, నాగేశ్వర్ రావు, రాము, రమేష్, రాంబాబు, వీరన్న సాయిబాబా, యాకయ్య, సురేష్, నవీన్, సురేందర్, భాస్కర్ నాయక్, సీతారాం నాయక్, పడల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :** యాచారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా అలుగువెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఈగ మధుసూదన్ రెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ...యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి మన ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి.



ఈ పోటీలలో ప్రథమ బహుమతి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి 22222/-,ద్వితీయ బహుమతి 11111/- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాలే కుమార్ , గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ శ్రీనివాస్ గౌడ్,నిర్వాహకులు శ్రీశైలం,రాజు,చందు,రవి, కృష్ణ,విప్లవ్ కుమార్,పరమేష్, కె..యాదగిరి,చిన్న రాజు, కె. యాదగిరి,కిట్టు, అనిల్,బిట్టు, వినోద్,క్రీడాకారులు క్రీడాభిమానులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com